

యువజ్యోతి-జైత్రయాత్ర కార్యక్రమంలో భాగంగా జ్యోతిని వెలిగిస్తున్న యనమల, పక్కన పార్టీ నేతలు

## యువగర్జనతో

# ఎన్నికల శంఖారావం

**గుంటూరు, న్యూస్‌టుడే**

యువగర్జన సదస్సుద్వారా తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తోందని యువగర్జన సన్నాహక కమిటీ ఛైర్మన్ యనమల రామకృష్ణుడు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో యువగర్జన సన్నాహక కమిటీ కన్వీనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కళ్ళన్నీ నవంబరు ఐదున జరిగే యువగర్జనపైనే కేంద్రీకృతమయ్యాయని, ప్రతి చిన్న విషయాన్ని కూడా కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని సూచించారు. దాదాపు 10 నుంచి 15 లక్షల వరకు ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు, అందుకు తగ్గట్లుగా ఎవరికీ ఏ ఇబ్బంది జరగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఆర్టీసీ ఆర్.ఎం.తో మాట్లాడామని, ప్రస్తుతం వెయ్యి బస్సులున్నాయని, అందులో 250 వరకు కేటాయిస్తానని చెప్పినట్లు వివరించారు. పక్కజిల్లాల నుంచి కూడా బస్సులను తెప్పించి కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. రైల్వే అధికారులకు కూడా ఈమేరకు ఒక వినతిపత్రం అందజేశామన్నారు. యువగర్జన వేదిక నుంచి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండే విధానాలను ప్రకటిస్తారన్నారు. జిల్లా ఎస్పీ కూడా అవసరమైనంత మేరకు భద్రతను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారని తెలిపారు. పార్టీ నేతలు కాగిత వెంకట్రావు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, యడ్లపాటి వెంకట్రావు, డాక్టర్ కోడెల శివప్రసాద్, డాక్టర్ మాకినేని పెదరత్తయ్య, గద్దే రామ్మోహన్, దేవినేని ఉమ, ధూళిపాళ్ళ నరేంద్ర, ఆలపాటి, ఇతర నాయకులు, సన్నాహక కమిటీ కన్వీనర్లతో చర్చించి పలు ప్రధాన

మిగతా 19లో



ప్రాంగణానికి చేరుకున్న ఎన్టీఆర్ విగ్రహం